క్లుప్తంగా

కమ్యూనిటీహాల్ పనుల పరిశీలన



ఊట్కూరు: మండలంలోని మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ పనులను శుక్రవారం అధికారులు పీఆర్ ఏఈ జగత్‌చంద్ర పనులను పరిశీలించారు. పనులను నాణ్యతగా వేగవంతంగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శివరామరాజు, వెంకట్ నారాయణ, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు అంబేద్కర్, పూలే విగ్రహావిష్కరణ

కృష్ణా: మండలంలోని ముడుమాల్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలను ఈ నెల 20న ఉదయం పది గంటలకు ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం నాయకులు శుక్రవారం తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గ్రామ నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విగ్రహాల ఆవిష్కరణకు ఆయాగ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అంబేడ్క సంఘం నాయకులు తిమ్మప్ప, మారుతి, తిమ్మన్న, లింగప్ప, రంగప్ప, మహాదేవ్, కృష్ణయ్య, రాము, వెంకటప్ప, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



నారాయణపేట రూరల్: పేట తహసీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న రాణాప్రతాప్‌సింగ్‌ను శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, రేషన్‌డీలర్లు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలతో వేర్వేరుగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీలర్లు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూపతిరెడ్డి, రమేష్‌రెడ్డి, కనకప్ప, శంకర్‌రెడ్డి, సైదప్ప, అశోక్, లక్ష్మీపూర్, మీదితండా సర్పంచులు రామ్మోహన్, రాజారామ్, పేరపళ్ల మాజీ ఎంపీటీసీ శంకర్, వెంకట్‌నాయక్, అలీషేర్ తదితరులు పాల్గొన్నారు.

తీరిన మంచి నీటి సమస్య

మాగనూర్: మండలంలోని గురువలింగంపల్లిలో గతకొన్నిరోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కృషితో తీరిందని జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం గురువలింగంపల్లిలో ఎమ్మెల్యే సీడీపీ సొంత నిధులు రూ. రెండు లక్షలతో శుక్రవారం గ్రామంలో బోర్ వేయించారు. దీంతో గ్రామస్తులంతా ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న నీటి సమస్య తీర్చడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, హన్మంతు, అశోక్‌గౌడ్, ఈశ్వర్‌యాదవ్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఉద్యమంతోనే మండలం సాధించుకుందాం

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండలో 101వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. శుక్రవారం సాధన సమితి సభ్యుల ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభించారు. పీవైఎల్ జిల్లా నాయకులు సలీం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కోటకొండతో పాటు కాన్‌కుర్తి, గార్లపహాడ్‌లకు సైతం ప్రజలు కోరుకుంటున్న వారి అభిష్టానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే వ్యవహరించడం సరికాదన్నారు. సమిష్టి కృషితో జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహాధర్నాను విజయవంతం చేసుకున్నామని, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెంచె శ్రీనివాసులు, యాదగిరి, రాములు, చెన్నప్ప, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయాలి

కోస్గి: ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి వంటి పథకాలను అర్హులకు కాకుండా బీఆర్‌ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే అందిస్తున్నారని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం స్థానిక శివాజీచౌరస్తాలో మహబూబ్‌నగర్–తాండూర్ ప్రధాన రహదారిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రకమిటీ పిలుపుమేరకు చేపట్టిన ధర్నాలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు డబుల్‌బెడ్రూం అందించాలన్నారు. సీబీ వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, రాము, జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, వెంకటయ్య రాములు, సుధాకర్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘన నివాళి



పేటలో పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణపేట: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా గౌడసంఘం అధ్యక్షుడు ఎల్.మనోహర్‌ప్రసాద్‌గౌడ్, కన్వీనర్ భీమయ్యగౌడ్, ఎంపీఐ వీరస్వామిగౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని శుక్రవారం పేటలో స్థానిక ఎస్‌ఆర్‌గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణపురవీధులగుండా ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, జిల్లా కో కన్వీనర్ రాజేశ్వర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్‌గౌడ్, నాయకులు సురయ్యగౌడ్, జగదీశ్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, గోవర్ధన్‌గౌడ్, సతీశ్‌గౌడ్, రవికుమార్‌గౌడ్, శ్యాంసుందర్ గౌడ్ పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని మొగుల్‌మడ్క, దామరగిద్ద గ్రామాల్లో పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా గౌడ సంఘం నాయకులు భీమయ్యగౌడ్, అంజయ్యగౌడ్, సాయిలుగౌడ్ ఘనంగా నిర్వహించారు. నాయకులు, సాయిలుగౌడ్, రాఘవేందర్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, కిష్టయ్యగౌడ్, బాలయ్యగౌడ్, అశోక్‌గౌడ్, నరేష్‌గౌడ్, వీరారెడ్డి పాల్గొన్నారు.

మద్దూరు: మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పాపన్న జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోపాల్, దేవి, నర్సింహులు, సాయిలు, గురుస్వామి, రాములు, కృష్ణయ్య, గోవిందు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని ఎలిగండ్లలో పాపన్న జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోవర్ధన్‌గౌడ్, రాములుగౌడ్, నరేష్‌గౌడ్, సురేందర్‌గౌడ్, నాగార్జునగౌడ్, మోహన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌గౌడ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలో పాపన్న జయంతిని గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు నర్సింహగౌడ్, లక్ష్మారెడ్డి, నర్సింహులుగౌడ్, చంద్రకాంత్‌గౌడ్, రాజులాశిరెడ్డి, రామాంజనేయులు గౌడ్, బీఎస్పీ నాయకులు, విజయ్‌గౌడ్, రమేష్, చంద్రశేఖర్, రాజశేఖర్, నీలప్ప, జగదీష్ గౌడ్, సత్యనారాయణగౌడ్, వెంకటేష్, నర్సింహ, జగదీష్, రాఘవేందర్, రాజు పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని రాయికోడ్‌లో శుక్రవారం సర్దార్ సర్వాయిపాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, గౌడసంఘం నాయకులు రామంజనేయులుగౌడ్, రాఘవేందర్‌గౌడ్, సురేందర్‌గౌడ్, ఆయాసంఘాల నాయకులు శంకర్, గోపాల్, ఆంజనేయులు, ఖాజామైనోద్దీన్, ఆనంద్ పాల్గొన్నారు.

కోస్గి: మండల పరిధిలోని బోగారంలో పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో పాపన్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గౌడసంఘం అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు శేఖర్‌గౌడ్, సురేష్, గంగయ్య, అంజిలయ్యగౌడ్ పాల్గొన్నారు.

మాగనూర్: పాపన్న గౌడ్ జయంతిని పురష్కరించుకొని స్థానికబస్టాండ్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అశోక్‌గౌడ్, బాలు, ఆనంద్, రాఘవేంద్ర, ఆంజనేయులు, పవన్, వేణు, రవిందర్, మహేష్ పాల్గొన్నారు.

ఊట్కూరు: సర్వాయి పాపన్నగౌడ్ ఆశయసాధనకు కృషిచేద్దామని సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్‌చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అరవింద్‌కుమార్, మాజీ సర్పంచ్ భాస్కర్, ఆనంద్‌కుమార్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, కెలక్ష్మన్న, జగదీష్‌గౌడ్, గోపాల్,రమేష్ పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని వీరంజనేయస్వామి ఆలయంలో పాపన్న జయంతిని గౌడసంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సూరిగౌడ్, మల్లేష్, గోపి, ఆనంద్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



కోస్గిలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మక్తల్‌లో..



మాగనూర్‌లో..

విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలి



నారాయణపేట: సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్షకు జెడ్పీచైర్‌పర్సన్ వనజమ్మ కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించేందుకు కృషిచేస్తామని భరోసానిచ్చారు. జెడ్పీచైర్‌పర్సన్‌తోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, కౌన్సిలర్ సరిత, గౌడసంఘం నాయకులు శ్యాంసుందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

అంబులెన్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నారాయణపేట రూరల్: పట్టణంలోని అంబులెన్స్ వాహన నిర్వాహకులు శుక్రవారం సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కాశీనాథ్, అధ్యక్షుడిగా రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా యూసఫ్, ప్రధాన కార్యదర్శిగా వీరేష్, సహ కార్యదర్శిగా జగదీష్, కోశాధికారిగా కృష్ణగౌడ్, సభ్యులుగా సోఫీ, ఇజాజ్, రాహుల్, హమ్మద్ హాజి ఎన్నికైయ్యారు. అనంతరం సమావేశంలో మాట్లాడి తీర్మానాలు చేసుకున్నారు.

గొల్ల కురుమలకు అండగా బీఆర్‌ఎస్

● ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నారాయణపేట రూరల్: గొల్ల కురుమలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిర్మలాపూర్‌లో 48 మంది లబ్ధిదారులకు రాయితీ గొర్రెల యూనిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. కులమతాలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని.. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం కింద లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని..అందరి సహకారంతో ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొలువుదీరుతుందన్నారు. ఒక్క గ్రామంలోనే రెండు విడతల్లో 110 యూనిట్ల రాయితీ గొర్రెలను పంపిణీ చేసినట్లు చెప్పారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను గొంగడి, గొర్రెపిల్లతో సన్మానించారు. ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేపూరి రాములు, యూత్ అధ్యక్షుడు మోహన్‌నాయక్, పశువైద్యాధికారి అనిరుద్ ఆచారి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతియాదవ్, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బస్సప్ప, నాయకులు భీంరెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

దామరగిద్ద: అన్నివర్గాల వారికి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మొగుల్ మడ్కలో గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా 18మంది గొల్లకుర్వలకు గొర్రెలను పంపిణీ చేశారు. ఎంపీపీ నర్సప్ప, వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి, జెడ్పీటీసీ లావణ్య, మాజీఎంపీపీ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆశన్న, సర్పంచ్ మహిపాల్, కిష్టయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్

నారాయణపేట: ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించాలని తహసీల్దార్ రాణా ప్రతాప్‌సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో రెండో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ నిర్వహణపై తహసీల్దార్లు, బూత్ స్థాయి అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో పేరు, చిరునామా మార్పులు, సవరణలు, తొలగింపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటునమోదు చేసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని, ఈ నెల 21నుంచి సెప్టెంబర్ 19వరకు ఫారం 6,7,8 ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, బూత్‌లెవల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

మాగనూర్: ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకోవాలని రెవెన్యూ ఆర్ఐ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండలంలోని పెగడబండ, అచ్చంపేట, అడవిసత్యారం గ్రామాల్లో ఓటు హక్కు, ఓటువేసే విధానంపై అవగాహన కల్పించారు. వీఆర్ఏ యాదయ్య, చల్లా లక్ష్మి, శాంతమ్మ, ఎర్ర నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



నారాయణపేట రూరల్: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సీఐ రవిబాబు సూచించారు. పట్టణంలోని మినీస్టేడియం గ్రౌండ్‌లో శుక్రవారం అథ్లెటిక్స్ జిల్లాస్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మిడిల్ డిస్టెన్స్, లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్ పోటీలను నిర్వహించి రాష్ట్రస్థాయికి జిల్లా జట్టును ఎంపిక చేశారు. సీఐ మాట్లాడుతూ.. ఆటలు నిత్యం ఆడటంతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ ఉపాధ్యక్షుడు నందునామాజి, ప్రధాన కార్యదర్శి రమణ, కోశాధికారి అంబరీష్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ నర్సింహులు, కోచ్ హరీష్, జగదీస్, భరత్, పీఈటీలు పర్వీన్, అజిత్, తులసి, రఘు, నవిత పాల్గొన్నారు.

అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి



నర్వ: కలెక్టర్ ప్రత్యే చొరవతో చేపట్టిన వెలుగు అభ్యాసన దీపిక కార్యక్రమం ద్వారా విద్యార్థుల బోధన సామర్థ్యాలను పెంపొదించాలని క్లస్టర్ హెచ్‌ఎం నర్సింహులు అన్నారు. శుక్రవారం పీఎస్ సీపూర్, కల్వాల్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జాలిఫోనిక్స్ బోధిస్తున్న బోధన పద్ధతులను ఆయన పరిశీలించారు. విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యాలను ఆయన ఒక్కో విద్యార్థితో తెలుసుకున్నారు. సమయపాలన తప్పకుండా పాటించాలని, విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలన్నారు. ఈ సందర్భంగా సీపూర్ పాఠశాలల అభ్యసన వెలుగు లెవెల్–2 బోధన పద్ధతులను పరిశీలించారు. సమావేశంలో హెచ్‌ఎం ఉస్మాన్, ఉపాధ్యాయులు హర్షియాసుల్తాన, అనిత తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ఎంఈఓకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ధన్వాడ: విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి బాలు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థలలో వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, విద్యాసంస్థలు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందడం లేదన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల, దోపిడిని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కురుమూర్తి, మహేష్, రాజశేఖర్, నవీన్, రాకేష్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణమాస ఉత్సవాలు



భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందిస్తున్న అర్చకులు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట రూరల్: మండలంలోని ఎక్లాస్‌పూర్ శివారులోని లోకాయపల్లి లక్ష్మమ్మఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూజలు చేసిభక్తులకు తీర్థ, ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయంలో రూ.1.50లక్షలతో గ్రానేట్ బండలు వేయించిన ఉమాదేవి, కిరిటిగౌడ్, సతీష్‌గౌడ్‌లకు, రూ.1.50లతో ఆలయం చుట్టు రేకులషెడ్డు వేయించి భక్తులకు సౌకర్యం కల్పించిన సంధ్యారాణి, వెంకటరమణ, ఆలయంలో క్యూలైన్‌కోసం రూ.70వేలతో రేలింగ్ ఏర్పాటు చేయించిన కూరగాయల వ్యాపారి రవికుమార్‌గౌడ్‌లను ఆలయకమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లయన్ గవర్నర్ హరినారాయణ్‌బట్టడ్, వేముల మధుసూధన్‌రెడ్డి, లప్ప అశోక్, రాధాకృష్ణ, పిల్లి నర్సింహులు, నర్సింహారెడ్డి, కన్నజగదీష్, దినేష్ లాహోటీ, రవికుమార్‌గౌడ్, సర్పంచ్ జమునాబాయి తదితరులు పాల్గొన్నారు.

మల్లప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

ధన్వాడ: మండలంలోని యంనోనిపల్లిలో శుక్రవారం మల్లప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. గుట్టపై నిర్మించిన ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య మల్లప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించి అన్నదానం చేశారు. జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు వాహిద్, సర్పంచ్ భారతిసచిన్, ఎంపీటీసీ సుధీర్‌కుమార్‌రావు, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, మురళీధర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, భగవంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లప్ప పాల్గొన్నారు.

బిజ్వార్‌లో పట్టపగలు ఇంట్లో చోరీ

ఊట్కూర్: మండలంలోని బిజ్వార్‌లో పట్టపగలు తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సురేశ్‌గౌడ్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఆయన ఆటో తీసుకొని నారాయణపేటకు, పిల్లలు బడికి వెళ్లగా భార్య ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్లింది. సాయంత్రం ఇంటి గేట్ తెరచి ఉందని ఇంట్లో ఎవరూ లేరని అనుమానంతో స్థానికులు సురేశ్‌గౌడ్‌కు ఫోన్‌లో సమాచారం అందించారు. ఆయన వెంటనే ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉంది. బీరువా పగులగొట్టి 2 తులాల బంగారం, పొదుపు చేసిన కొంత డబ్బును ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ రాంలాల్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టినట్లు ఎస్ఐ గోకారి తెలిపారు. మధ్యాహ్నం చోరీ జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.

దయాకర్‌రెడ్డి సేవలు మరవ లేనివి



టైరోడ్డులో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కృష్ణా: మండలంలోని టైరోడ్డులో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ.. దయాకర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధితోపాటు బడుగుబలహీనవర్గాల అభివృద్ధికి కృషిచేశారని అన్నారు. కార్యక్రమంలో హిందుపూర్ సర్పంచ్ లక్ష్మీ, నారాయణ, ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, నాయకులు గుండప్ప, శంకర్, హుస్సెనప్పగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మాజీ ఎమ్మెల్యే దివంగత నేత దయాకర్‌రెడ్డి జయంతిని ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్‌చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వడ్వాట్ రవీందర్ మాట్లాడుతూ.. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అభిమానులు నర్సింహారెడ్డి, యాకూబ్‌అలీ, రాజశ్వేర్‌రెడ్డి, మౌళాలి, ఆంజనేయులు, వేణుగోపాల్, నరేష్, వాబయ్య, మహాదేవ్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం దివంగత మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక మేన్‌బజార్ హనుమాన్ మందిర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, విష్ణుమూర్తిగౌడ్, దేవరాజు, పగిడిమారి గోపాల్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మాజీ ఎమ్మెల్యే దివంగత నేత దయాకర్‌రెడ్డి సేవలు వెలకట్టలేనివని ఆయన అభిమాన సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా అంబేద్కర్‌చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డా.వెంకటేశ్వర్‌రావు, కృష్ణయ్య, వెంకట్రామ్‌రెడ్డి, కేర్మారెడ్డి, పాథర్ఫేడ్ జగన్మోహన్‌రెడ్డి, ఆటో వెంకటయ్య, శ్రీనివాస్‌రావు, రఫీ, బోయ వెంకటన్న పాల్గొన్నారు.

దేశ రక్షణలో యువత పాత్ర కీలకం

నారాయణపేట రూరల్: దేశ రక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని సుబేదార్ జర్నల్‌సింగ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్‌సీసీ ప్రథమ సంవత్సర ఎంపికల ప్రక్రియలో పాల్గొని విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజసేవలో ఎన్‌సీసీ పాత్ర ఎంతో గొప్పదని, దేశంకోసం ఎంతోమంది బార్డర్‌లో ప్రాణాలకు తెగించి యుద్ధం చేస్తుంటారని కొనియాడారు. అనంతరం శారీరక దృఢత్వం, పరుగుపందెం పోటీలను నిర్వహించారు. 32మంది ఎస్‌డీ, 18మంది ఎస్‌డబ్ల్యూ విభాగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగారెడ్డి, ఎన్‌సీసీ అధికారి సీహెచ్ శంకర్, నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుబేదార్ జర్నల్‌సింగ్

హామీలు మరచిన ప్రభుత్వం

ధన్వాడ: ప్రభుత్వం పేదలకు డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇస్తామని ఆశచూపి ఏళ్లనుంచి మోసం చేస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యుడు గోవర్ధన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డబల్ బెడ్రూం ఇళ్లను కట్టడంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలిచిన నాటినుంచి పేదలకు డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇస్తామని చెప్పి ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లప్ప, గోవర్ధన్‌గౌడ్, విజయ్‌కుమార్, రఘువీర్‌యాదవ్, సాయిబాబా, బాలయ్య, బాలచందర్, శ్రీనివాసులు, చరణ్‌దాస్, రవికుమార్ పాల్గొన్నారు.

